13436

శ్రీరస్తు.

గణపతిచరిత్ర

ఇది,

శ్రీవిజయనగరానందగజపతిమహారాజేంద్రులవారి

ముఖ్యసహచరులును

డిప్టీకలెక్టరు

కర్నూలు నరహరిగోపాలకృష్ణమ్మసెట్టిగారి

కుమారులును

వైద్య జ్యోతిష సాముద్రిక మల్ల కందుక ఖడ్గ మృగవ్య

కళావిశారదులును

మహాకాళిదాసులు

నగు

కే. యస్. జి. రాజామణిసెట్టిగారిచే

రచియింపబడి

విశాఖపట్టణమందు

శ్రీ శారదా ముకుటముద్రాక్షరశాలను

ముద్రింపబడి ప్రకటింపబడియెను.

PRINTED AT THE S. S. M. PRESS, VIZAGAPATAM.

SEPTEMBER, 1910.

శ్రీరస్తు.

కవిప్రశంస

క॥ అనుభవరసికసమస్యకు
ననుగుణముగ రెండొమూడొ యగుగంటలలో
నెనుక నగసకకోటకముం జె
ప్పిన రాజామణికి సుకవి బిరుదొసంగందగున్॥

శా॥ వ్యాయామంబుల రాజఖేలనములన్
వాక్యోపపత్త్యాగమున్
భూయోనైపుణ మొంది సద్రసికతా
భూమాంతరంగాఢ్యుఁడై
మాయాతీతసువృత్తిచే మిగుల స
మ్యగ్జ్ఞాని రాజామణి
శ్రేయోనామకవీంద్రుఁడొప్పు విబుధ
శ్రేణీమనోహ్లాదియై॥

శ్లో॥ సత్యాహింసానసూయా
ప్రియవచనసదోల్లాససంవర్ధమాన
ప్రేమౌదార్యక్షమాద్యైః
ప్రథమగణితతాం ప్రాపణీయోబుధేంద్రైః.

ఆనందేంద్రప్రజానా
మమరతరురివప్రాప్త రాజావతారః
పాయాద్రాజామణే త్వా
ముపహృతకవనం మర్త్యనారాయణాంకః।

8-10-96. } ముడుంబై- నరసింహాచార్యులు,
విజయనగరము. } సంస్థానపండితులు.

ఉ॥ కోమలభాసమానపద
గుంభనపుష్పగళన్మరందధా
రామధురత్వసంపదలఁ
గ్రాలుకవిత్వముచే బుధాళినెం
తో ముదమొందఁ జేయుకవి
ధూర్జటిసద్గుణశాలియైన రా
జామణికాళిదాసు సుయ
శంబు జగంబున నిండుట బ్రమే॥

8- 3- 08 } నౌడూరి జగన్నాథశాస్త్రులు.
వెంగారాయాగ్రహారము }

శ్రీకాళ్యైనమః.

గణపతిచరిత్ర

శ్రీకరు మౌద్గల్యసగో
త్రాకూపారశశి శంకరాగ్రణి తనయున్
ధీకాంతు వేంకటరమణ
భూకాంతుని వేంకటపతిఁ బ్రోచుత మెలమిన్॥

క॥ అలుమేల్మంగ దయామతి
సంఘుయశోనిధిని నఖిలయాచకవనధిన్
ఖలజనగర్వవిదారిని
హలధరబలు వేంకటరమణాఖ్యవిభు మనున్॥ 2

క॥ తుహినాచలతనయామణి
తహతహపడి తపము సలిపి తనువేడ దయా
సహితహృదయాబ్జుఁడై మను
సహీధరుఁడేలుఁ గృతిపతిని ననుకంపదగన్॥ 3

క॥ తనరుచుఁగల మోహంబున
ననయము విడనాడకుండి యాతురతఁ దనున్
దనకౌఁగిలి మనుచు ధవుని
ననుకంపను జూచునగజ యగయుఁ గృతిపతిన్॥ 4

క॥ ఒకరిని సృజించునా గతి
నొకరిని సృజియించకలరు నున్నతచరితుం
డకళంకహృదయుఁ డేలుత
మకలుషితమతిని గృతిపతి నార్యులు వొగడన్॥ 5

క॥ గానకవిత్వకళారతి
మానక యీయాయిజనుల మతిమతిఁగూర్పం
గా నూను శారదాంబిక
యానని వేంకటరమణయ్య నరయుత మొలమిన్॥ 6

క॥ జగతీత్రయంబువారల
నగణితముగఁ బ్రోవ దక్షు నాత్మోద్భవుడై
తగుగారికి జనియించిన
సుగుణుఁడు గణపతి కృతిపతిఁ జూచుతఁ గరుణన్॥ 7

క॥ గౌతమదౌహిత్రుండై
ఖ్యాతిఁ రవిచే సమస్తకళ లరసిన యా
సీతేశ సేవిపవనుజుఁ
శాశ్వతకృప వేంకటరమణాఖ్యవిభు మనున్॥ 8

క॥ లోకత్రయిఁ బాలించెడు
నాకేశ విరించి శంభు నళినాక్షనుతన్
శ్రీకాళి ననయ మెంచెద
నాకమ్రితరాతఁ దానవార్తతములరన్॥ 9

క॥ భారతఖండంబున నీ
ధారుణిపతిఁ బోలునట్టి ధరణీశుఁ గనం
గారాదనంగ నలరిన
ధీరుని నానందగజపతిని గురు నెంతున్॥ 10

క॥ హరిచరణాంబుజమధుకరు
నరహరి గోపాలకృష్ణనామక ధాత్రీ
వరుఁ గరుణాకరు మత్పిత
నిరతం బెద నేఁ గొలుతు ననిందితభక్తిన్॥ 11

క॥ కరిముఖపవనజహరిహర
చరణాంబుజసంస్మరణుల సాధూత్తములన్
గరుణాత్ముల లోకవినయ
మరయు బుధుల సాధ్వుల నెపు డాత్మ భజింతున్॥ 12

క॥ అని యిష్టదేవతాదిక
వినుతులు గావించియుండ వేంకటరమణా
ఖ్యానలరు సద్విభువరుఁ డిం
పెనయఁగ ననుఁ జేరవచ్చి యిటు దా ననియెన్॥ 13

క॥ వరరత్నబలిజకులభవ
నరహరి రాజామణీ త్రినయనాచరణాం
బురుహస్మరణా మామక
సురుచిరమధురోక్తి వినుము శుభమగు నీకున్॥ 14

క॥ అని నన్ను నాదరించుచు
ననుపమమృదుమధురవాగ్వ్యాహారం బొప్పన్
దన నైజకరుణ వాఁకొనె
ఘనులందఱు భళియనంగఁ గవ్వ లుప్పొంగన్॥ 15

క॥ హేళీందువహ్నిలోచన
కాళి నినుఁ గృపామతినిలఁ గాచునటంచున్
హాళిజగమాడు నిటనే
వేళను నే నొకచరిత్ర వినిచెద వినుమా॥ 16

క॥ అని గణపతిచరితము నిం
పెనయఁగ వాక్రుచ్చి యగ్ని నినుఁ డేగెదులో
ననుపమనిర్మలకవితను
వినుపింపుమటంచుఁ బలికె వేడ్కఁ దలిర్పన్॥ 17

క॥ అనవృషు నశ్లోకాశని
ఘనరసికుని వంశమింత క్రమతరోక్తిన్
వినిచెద బ్రహ్మ రమానా
ఘనాభి జనియించి చెలఁగె దోషజ్ఞుండై॥ 18

క॥ సారసభవువంశంబున
ధారుణిఁ జెలరేఁగు దశవిధబ్రాహ్మణులన్
ధీరులు గౌడబ్రాహ్మణు
లారూఢిగ యశము గనుచు నలరుదురు గదా॥ 19

క॥ వారల బాకురుపండా
సారతరాన్వయులు గడుయశంబును గనుచున్
ధీరులునై ధనవంతులు
నై రాజులు మెచ్చఁదగుదు రర్థులు దనియన్॥ 20

క॥ శ్రీశంకరవిభువరుఁడట
నాశావినుతంబుగాఁగ యశమును గొనియెన్
ధీశులు శ్రీశులు భళియన
నా శరభపునకు వశంబె యాతనిబొగడన్॥ 21

క॥ ఆవిభునకు లక్ష్మ్యంబకు
శ్రీ వేంకటరమణమూర్తి చిరయశుఁడావి
ర్భావంబయ్యె నిలాస్థలి
నీవీరునిబోలు వీరుఁ డిల నరు దనఁగాన్॥ 22

క॥ లోకానుభవము గలిగిన
లోకోత్తరగుణుని విబుధలోకాభినుతున్
శ్రీకాంతపద స్మరణుని
భూకాంతుని నతని నింత పొగడందరమా॥ 23

క॥ ఎట్టిరు విచ్చేసిన మే
లుట్టిపడంగూర్చునతని నున్నతకరుణా
ఘట్టితమనస్సరోజుని
నిట్టేఁడనుము నెన్నసహీంకులేంద్రునివశమే॥ 24

క॥ శ్రీవేంకటరమణాంశజుఁ
డై వైభవవైశ్రవణుఁడు నై వెలిఁగెదునా
శ్రీవేంకటరమణప్రభు
భావభవాకారునెన్న భవుశక్యంబే॥ 25

క॥ శ్రీనిలయునకును లక్ష్మీ
జానిభ్యానునకును వయిజాగ్ మిల్సునకున్
మేనేజింగ్ డైరెక్టరుఁ
డైనట్టి సుధీవరునకు ననఘాత్మునకున్॥ 26

క॥ అనుభవరసికునకును బా
వనచారిత్రునకు ధీరవరునకు వయిజాగ్
మునిసిపలు కమిషనరునకు
ఘనతరమృదుమధురవాక్యగాంగేయునకున్॥ 27

క॥ విధునిర్మలకీర్తిదునకు
బుధనుతునకు నప్పికొండ ప్రొప్రైటరుఁడై
యధిపతుల మెప్పు గైకొను
సుధీలలామునకు రూపసుమబాణునకున్॥ 28

॥ ధీరతఁ బాత్రాపాత్రము
లారసి సమయోచితముగ సౌదార్యంబున్
ధీరులు మెచ్చఁగఁ జాటెడు
కారుణికాగ్రేసరునకుఁ గవిపోషునకున్॥ 29

క॥ అకలుషితమానసాంబుజు
నకు దానవనిర్జితార్కనందనునకుఁ ద్ర్యం
బకశౌర్యునకును శాంతిదు
నకు వేంకటరమణమూర్తి నామవిభునకున్॥ 30

క॥ శుభదంబుగ నాపలికెదు
నిభవదనుచరితకు నాదియెట్లనిన ముని
ప్రభువులు నైమిశవనమున
విభావిజితసూర్యు సూతు వేడ్కఁ దలిర్పన్॥ 31

క॥ కని రౌమహర్షణి నీ
యనఘుతరంబైన వాక్కు లాలించుటకున్
మన మెంతయు నిగురెత్తెడు
ననుకంప వచింపుమా గజాననుచరితన్॥ 32

క॥ ఈ రేడులోకములు స్తం
బేరముఖుం గొలిచి చాల మేల్గానియెద రా
గౌరీసుతుచారిత్రము
వారక వినుపింపుమా భవద్వాగ్గరిమన్॥ 33

క॥ అనవుడు నక్లేకాకని
తనగంభీరమధురోక్తిఁ దాపసులకు నిం
పెనయంగ వ్యాసునిశిష్యుం
డనియె వినుఁడు మీరు గౌరీహర్షంబలరన్॥ 34

క॥ ఒకనాఁడు జలకమాడఁగ
నకలుషితగతి నుమ చనెడునాయుదనున మా
నక మృత్కణపిండము నా
యకుఁడవు గమ్మనుచుగుమ్మమందు నునిచెఁదాన్ ॥౩౬

క॥ గుమ్మమునఁ బిండమును దా
నమ్మతి నిడి గౌరి దాను స్నానము సర్వన్
సమ్మోదమ్మునఁ జనె నపు
డిమ్ముగ హరుఁడేగుదెంచె నీశ్వరిఁగనఁగాన్॥ 37

క॥ గౌరి యిడినట్టి పిండము
శూరాకృతిఁ దాల్చియచట శోభిల్లుచుఁ గా
లారిని నంతిపురమ్మును
జేరంగా రాకుమనుచుఁ జెచ్చెరఁ దోసెన్॥ 37

క॥ ఆతనికరఘాతమునకు
భీతిల్లి పురారి గౌరి పిడికిట నన్నున్
నేతువటె యింకమాఱన
నీతల దులియంగఁ బొడుతు నీచచరిత్రా॥ 38

క॥ నావిని యుమాభవుఁడు కో
పావేశంబున దురాత్మ యనుచు దావ్యాక్యం
బీవు వినినఁ గాచెద నిను
వే పీఠిఁ డికూఁతలుడిగి విధ్వేయుమిఁకన్॥ 39

క॥ ఆమాటలు శంభుఁడు విని
నామాటను మీఱకిపుడు ననుఁ బోనిమ్మా
వే మాటలాడు దేనియు
నీమస్తక మేను ద్రుంతు నిజమిది సుమ్మీ॥ 40

క॥ అని శివుఁ డాడఁగ గణపతి
గినుకఁ జనింపంగ నోరి కీడెంచకనా
వినుమాట యొరయక నను నీవు
లనుటయు మేలేయఁటంచు హాస్యమొనర్చెన్॥ 41

క॥ అందుకుఁ గోపమూనుచు
నిందుధరుం డోరి నాయహీనదయోక్తుల్
డెంగమున నుంచ కెదురా
డందగునే యనఁగ నతఁడెడంద నలుగుచున్॥ 42

క॥ శివయొసఁగిన యాయుధముల
శివునిమదంబడఁగనొంప శివుఁ డడలుచు హ్వా
ద్వివరంబు నేఁచుశరముల
నవిరళగతి నతనిముంచె నమరులు బెగడన్॥ 43

క॥ అంత హరుబాణములకుం
జింతిలక మహోద్ధతిని విశిఖముల హరుపై
నంతంత వేయ గాసిలి
యంతకరిపుఁ డోడిఁగెఁ గ్రింద నతిమూర్ఛితుఁడై॥ 44

క॥ హరుఁడంతటిలోనఁ దెలిసి
పరాక్రమవిశోభితాంగుఁ బరికించి భళీ
కరము నిను మెచ్చినాఁడను
దరమొందక నిలువుమనుచుఁ దనశూలంబున్॥ 45

క॥ గుఱియుంచి గళము నేయఁగఁ
గఱుకున నాదియు గణపతి కంఠముఁ ద్రుంచెన్
మఱుఁగు పడియున్న చేతియ
లఱిముఱితో పెదకఁ జని రది యార్యకుఁ దెలుపన్॥ 46

క॥ చని వారలు దాక్షాయణి
కిని వృత్తాంతంబు దెలుపఁ గినుకయు వగపుం
గొని తడిపుట్టముతోఁ జని
తనసామిని జూచి యగజ తడఁబడు నుడులన్॥ 47

క॥ ఈశా నీవిటు నాసుతు
నాశంబొనరింతువే యనంగా శివుఁ డా
హా శర్వాణీ నీసుతుఁ
డై శోభిలుటే నరసిన నసు లూడుతునే॥ 48

క॥ ఐనంగానిమ్ము శివా
మానసమింపొందఁ ద్వత్కుమారుని ప్రాణం
బేనిత్తునంచు సత్వరఁ
దా నుత్తరదిశకు నరిగెఁ ద్ర్యంబకుఁడంతన్॥ 49

క॥ ఉత్తరదిశ శయనించెడు
మత్తగజంబులకు సకలమానవతతికిన్
హత్తుం జావనుట దిశా
భిత్తుల వెలువడుట యెఱిఁగి బీభత్సుండై॥ 50

క॥ హాఁడరిగి యుత్తరదిశం
గరంబు శయనించు హస్తికంఠము నఱికెన్
హరుమహిమ నాశిరము శాం
కరీసుతుని గళమునందుఁ గదునదికె నాగిన్॥ 51

క॥ గౌరి తనతనయుఁ డాగతి
సారంగముఖంబు నొంది చరియింప మనో
నీరేజము వికసింపఁగ
నారుద్రుని మనిచి పెనిచె నాత్మజుఁ బ్రేమన్॥ 52

క॥ తనదుసఖ్యసురుసతి మమ
తను [illegible] పరితమ్ముఁగ దంతిముఖుని విం
దు [illegible] రమ్మని గీమ్మతి
[illegible]ండఁగ గజముఖుండు దానతికరుణన్॥ 53

[illegible]వునకుఁ దనివి యొసఁగఁగ
నావిందునకుఁ జని యిష్టమైనపదార్థం
బావిఘ్నేశుఁడు గైకొని
భావం బిగు రెత్తనుండెఁ బరమప్రీతిన్॥ 54

క॥ నానాపదార్థముల వార
సూనుఁడు సంతోషమొంది చోద్యముగాఁగన్
దా నొకకొన్నిటి దారిని
నానఁగఁ గైనునిచికొనియె నతిమోదమునన్॥ 55

క॥ ఆలీల మార్గమింతయు
నాలోచించక మెఱుఁగనకరుగు గజాస్యున్
జాలన్ శశి దిలకించుచు
బాలా యిదితగునె యనుచుఁ బకపకనగియెన్॥ 56

క॥ ఆనగుగని విఘ్నేశుఁడు
దా నాయనుపమపథము దరిగనకరుగం
గా నుపలమొకటి దాఁకిన
హా నేలను వ్రాలెను గడుపట్టి పిగులఁగాన్॥ 57

క॥ అది దీర్ఘదృష్టి గౌరీ
మదవతిగని సుతునికడకు మంత్రించినయు
ట్లదనునఁదోఁచి తటాలున
సదయుతఁగటకభుజగంబు సంధించె నొగిన్॥ 58

క॥ అంత సుధాంశునిగని గురు
కాంత గవిసి శాపమంది కళ లుడిగిన నీ
వింతయు జడియక నాసుతు
నెంతేనియు నగెదువాఁడవే నీచగుణా॥ 59

క॥ అనసూయాత్రులఁ గని నే
ఘనతరశాపంబు నివ్వఁగాఁ జాల నినున్
జను లీచవితిని గనినం
గనుదురు నిందాశతంబు కమలద్వేషీ॥ 60

క॥ నాదుసుతుం డొకఁడతులా
మోదమ్మున నీదుగర్వమును బాపు గవీ
చ్ఛేదులు మ్లేచ్ఛులు నిను గురు
గాఁ దలఁచఁగఁ దగుదువింకఁ గమలారి శశీ॥ 61

క॥ అని శర్వాణి శపింపఁగ
విని ఖేదమనస్కుఁడగుచు విధుఁ డతిభక్తిన్
జనుదెంచి గౌరికిని దా
వినయమున నమస్కరించి వేఁడం దొడగెన్॥ 62

క॥ జగదంబాంశభవయగుచుఁ
దగియెడు నీవలుగు దేని దరమే నిలువన్
దగ నన్నుఁ గృపామతిఁ బ్రో
వఁగఁ దగునని వేఁడ గౌరి వారనికరుణన్॥ 63

క॥ ఆత్రేయ నిన్నుఁ బూర్ణిమ
ధాత్రిఁ గొలుచువారలకు నుదారశుభంబుల్
శాత్రవు లౌననఁ గలుగుం
జిత్రంబని విబుధులాడఁ జింతయ వేలా॥ 64

క॥ అనిచంద్రుని నోదారిచి
తనయుని దోడ్కొని మృడాని తనదునివేశం
బునకుం జనె నట దక్షుఁడు
త్రినయను విడనాడి మఖము ధీరత సలిపెన్॥ 65

క॥ అది హరుఁడు విని మహోగ్రహ
మొదవఁగ గజవదనుఁగాంచి యోరీ తనయా
మదమున నను మెచ్చక మఖ
ముదారతను సలుపుదక్షు నోడింపు మొగిన్॥ 66

క॥ ఆహవమున నినుమీఱెడు
బాహాబలుఁ డొకఁడు గలఁడె భవదీయభుజా
సాహసమున దక్షుమఖము
నాహాధ్వను లెసఁగఁగూల్చి హర్షంబిడుమా॥ 67

క॥ అనియాజ్ఞయొసఁగ గణపతి
జనకుని వాంఛితముఁదీర్ప శస్త్రాస్త్రంబుల్
గొని మఖమును మాయింపఁగఁ
జనియెను సకలాశ లమితసంభ్రమమొందన్॥ 68

క॥ అనఘుండు నజేయుండగు
ననేకపముఖుండు వచ్చుటారసి భయమున్
గొని దక్షుఁడును మునులు నా
తనికిఁ బదార్థములఁ దనివిఁ దారొసఁగిరటన్॥ 69

క॥ నానాపదార్థములు గని
యానందమునంది సామజాస్యుఁడు వానిన్
మానక భుజించుచు హరుని
యానతి మఱచె నట రుద్రుఁ డతిరౌద్రుండై॥ 70

క॥ గజముఖుఁ డొంటరిగాఁ జనె
భుజబలు మఱియొకరి ననుపఁ బోలునటంచున్
నిజజట దిగువంగొట్టఁగ
గజగజ లోకములు వడఁకఁగా నొక్కఁ డటన్॥ 71

క॥ ఘోరాకృతిఁ దోఁపఁగ హరుఁ
డారారా వీరభద్ర యత్యుగ్రుఁడవై
క్రూరత దక్షుని నాతని
వారలఁ జీకాకు పఱపవలయుం దోరగాన్॥ 72

క॥ నీ యుగ్రగజుఁ డిభవదనుం
డాయధ్వరశాలకుఁ జనె నతనికిఁ దోడై
పాయక యాదఱఁ గొట్టుము
నీయతులితశౌర్యమెల్ల నెగడింపు సుతా॥ 73

క॥ నావుడు నతి యిడి యాతఁడు
వేవేగ మఖంబుదిక్కు విచ్చేయుచు నెం
తే వారణవక్త్రుం గని
భావము భయభక్తి బ్రుంగఁ బ్రణుతి యొనర్చెన్॥ 74

క॥ తమ్మునిగా నెఱిఁగి యతని
నిమ్ముగ దీవించి యనుజ యే శాఁ జాలన్
బొమ్మా జయమును గైకొని
రమ్మా యన నతియెనర్చి రాజసమొప్పన్॥ 7

క॥ ఆవీరభద్రుఁ డుడుకుచుఁ
గావర ముడిగించి దక్షుఁ గసిమసఁగి మునీం
ద్రావళిఁ గొట్టుచు జన్నము
చేవచెడంజేసెఁ దన్ను శివుఁ డగ్గింపన్॥ 76

క॥ అక్షరుఁడగుఁ గజవదనుని
నక్షీణతరైకభక్తి నారాధింపన్
దక్షునియంతటివానిని
శిక్షింపఁగ వీరభద్రు చేవచెలంగెన్॥ 77

క॥ హంగుఁడంత వీరభద్రుని
సురుచిరబలమునకు మెచ్చి శుండాలముఖుం
బరికించి యోకుమారా
ధరిత్రి నినుఁ గొలుచునట్టి ధన్యాత్ములకున్॥ 78

క॥ అఖిలాఘంబులు ధులియును
సుఖమును శుభమును గలుగును సురలెన్న మహా
మఖముల ఫలంబు లబ్బును
నిఖిలారివినాశనముగు నిద్ర లడంగున్॥ 79

క॥ అనుచు సభాతలమున వాఁ
కొనె నప్పటినుండి జనులు కుంజరవదనున్
ఘనభక్తిని భజియింపఁగఁ
బనికొనిరి మునీంద్రులార భవుఁ డవుననఁగాన్॥ 80

క॥ యదువంశభూషణుండగు
సదయుఁడు వసుదేవసుతుఁడు సాక్షాద్విష్ణుం
డుదితయశుం డాద్వారకఁ
ద్రిదశులు గొనియాడ నేలె దీనావనుఁడై॥ 81

క॥ అతఁడు వినాయకుచవితిని
నితవుగ దుగ్ధంబులాను నెడ నాపాలన్
మితి మించి విధుఁడు గనఁబడె
నతసీకుసుమాభదేహుఁ డతిచింతగొనన్॥ 82

క॥ ఏనింద వచ్చునో పా
లా నెడు తఱిఁ జవితిచంద్రుఁ డాపాత్రఁ గనం
గానయ్యెనంచుఁ గృష్ణుం
డానందరహితమనోబ్జుఁడయ్యెం జాలన్॥ 83

క॥ ఈనింద చనుటయెట్లో
మానుగ విఘ్నేశుఁ బూజ మఱిమఱి సేయం
బూనెదఁగాకని గణపతి
మానసమున నునిచి వ్రతము మానక సలిపెన్॥ 84

క॥ అకళంకతపోబలమున
సకలామరు లభినుతింప సత్రాజిన్నా
మకుఁ డబ్జహితుకృప శమం
తకమణిరాజంబును గొని ద్వారకనుండెన్॥ 8

క॥ వానియనుజుఁడు ప్రసేనుఁడు
దానామణిఁదాల్చి వేటతమకమునఁ జనం
గా నొక్క సింహ మావని
వానిని జంపి మణిఁగొనుచు వడిగాఁజనియెన్॥ 86

క॥ అదిగాంచి యటవసించెడు
నుదితబలుఁడు జాంబవంతుఁ డుగ్రతదానిన్
జవికిలఁబడఁజేసి మణిని
ముదమునఁగొని తనదు కూఁతుముంగిట నిడియెన్॥

క॥ అంతకుఁబూర్వము శౌరి శ
మంతకమును గోరియుంట మానాయకుఁడే
వింతగఁ బ్రసేనుఁ బొరిగొనెఁ
గాంతారమున ననువార్త కటకమునఁదగెన్॥ 88

క॥ హరియానిందకు నడలుచుఁ
బురవాసులతోడ వనికిఁ బోయి ప్రసేనున్
దిరముగ వెదకివెదకి కనె
హరికరరుహపీడితాంగుఁడై పడియుండన్॥ 89

క॥ అతనికడ మణియులేమికి
వెతగైకొని తత్సమీపబిలమున సద్ధీ
రతఁజొచ్చి హరి గనుంగొనె
రతనమ్మును బాలయెదుట రాణింపంగాన్॥ 90

క॥ పరమేష్ఠితనయుఁ డన్యుం
డరుదెంచెనటంచు నంత హరితో యుద్ధం
బురుగతిఁ జేయంగఁదొడఁగె
హరాజశక్రాదిదివిజు లబ్బురమొందన్॥ 91

క॥ అట్టు లనేకదినమ్ములు
పట్టువదల కని యొనర్చి భల్లూకవిభుం
డట్టె హరికి నతి యిడి తన
బొట్టెను మణి నిచ్చి యుసిపెఁ బూర్ణప్రేమన్॥ 92

క॥ హరియంత సంతసమ్మునఁ
బురికిని బుత్రెంచి యాయుబుసు నంతయు నె
ల్లరకు వినిచి సత్రాజి
త్తు రత్నమతని బిలుపించి తోడ్తోనొసఁగెన్॥ 93

క॥ మేలని సత్రాజిత్తు ని
జాలయమునకుఁ గొని తెచ్చి హరికినినంతన్
బాలామణి మణి నిచ్చెం
జాలం గౌతూహలంబు జనియింపంగాన్॥ 94

క॥ మునులార గజాననపా
వనచారిత్రము విన నపవాదము లుడుఁగున్
జనవినుత యశంబబ్బును
ఘనతరదురితప్రచయము గలకలవాఱున్॥ 95

క॥ తొల్లిఁబులస్త్యాదులు దమ
తల్లులు సానులనునింద తఱుగుటకొఱకున్
బల్లిదు గజాస్యుని గొలిచి
సల్లీలయశంబు గనిరి సంయములారా॥ 96

క॥ అని సూతుఁడు శౌనకముఖ
మునివరులకు సామజాస్యుముచ్చటఁ దెలిపెన్
దననైజవాక్ప్రమత్కృతి
ననుకంపాయత్తచిత్త యాదృతివేత్తా॥ 97

క॥ కరుణాపరాజితసుధా
కరమాళి సుధామవిజితకరదండహితా
కరిముఖచరణాంబురుహా
స్మరణాయతమానసాబ్జ సత్కీర్త్యబ్జా॥ 98

క॥ కానీనదానధర్మమ
హానిర్మలగుణకలితహృదంభోజాతా
ధీనుత సావిత్ర్యంబా
మానవతీహృదయకమలమధుకరతిలకా॥ 99

కం॥ భూవరలోకాభివినుత
పావనచరితా సుకీర్తిపాథోధిసుతా
భావభవసుందరాకృతి
శ్రీవేంకటరమణమూర్తి చిరతరకీర్తి॥ 100

గద్య- ఇది శ్రీకాళీచరణారవిందమరందపాన ధౌరేయ రాజామణినామధేయప్రణీతము గణపతిచరిత్ర సర్గము సంపూర్ణము.